విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 22, మార్చి 2024

ఆర్థిక సహాయం అందజేత

విశాలాంధ్ర జూపాడుబంగ్లా: మండలంలోని 80బన్నూరులో కుర్షిద్‌భీ అనే మహిళ గురువారం కిడ్నీవ్యాధితో మృతి చెందారు. కుర్షిద్ బి మృతి చెందిన విషయం తెలుసుకున్న రాష్ట్రస్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి ఆదేశాల మేరకు వైసీపీ నాయకులు నూనెపలె ఎల్లారెడ్డి రూ. 5 వేలు మృతురాలి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎల్లారెడ్డి మాట్లాడుతూ మృతి రాలీ కుటుంబానికి బైరెడ్డి సిద్ధార్థరెడ్డి యువసేన ఎల్లప్పుడూ అండగా ఉంటుందని కుటుంబ స భ్యులకు ఆయన భరోసా ఇచ్చారు. మృతి రాలీ కుటుంబ సభ్యులకు వారి ప్రగాఢ సానుభూతి తెలిపారు. రమణారెడ్డి, తెలుగు సాంబ, తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ యువతకు బుగ్గన చేసిందేమీ లేదు -సీపీఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు

విశాలాంధ్ర-బేతంచెర్ల: పట్టణంలోని సీపీఐ కార్యాలయం నందు మండల ముఖ్య కార్యకర్తల సమావేశం మండల కార్యదర్శి భార్గవ్ యన్నా అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు మాట్లాడుతూ యువత కోసం బుగ్గన అనే కార్యక్రమాన్ని పెట్టిన మంత్రికి సీపీఐగా సూటి ప్రశ్న డోన్ నియోజకవర్గంలో ఎంతమందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించారు...? అనేది ప్రకటన చేసి యువకులతో మీటింగ్ పెట్టి ఉంటే బాగుండేది డోన్ నుండి రెండుసార్లు ఎమ్మెల్యేగా మంత్రిగా ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి రాష్ట్రంలో స్కిల్ డెవలప్మెంట్ శాఖ మంత్రిగా కూడా ఆయనే ఉన్నారు ఎంతమందికి ఉపాధి కల్పించారు...? ఎన్ని ఉద్యోగాలు ఇప్పించారో....? చెప్పి మరోసారి యువతను మోసం చేయడానికి మంత్రి పూనుకోవడం సరికాదని డోన్ నియోజకవర్గం లో ఉన్న సిమెంటు పరిశ్రమలలో గాని లేదా ప్రైవేట్ సంస్థల్లో ఉపాధి పొందుతున్న స్థానికులకు 75% ఉద్యోగ అవకాశాలు ఇచ్చారా....? ముందు దాన్ని ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు యువతను నియోజకవర్గంలో గంజాయి మత్తు లిక్కర్ మట్కాలకు అలవాటు చేసిన ఘనత కూడా వైసిపి ప్రభుత్వానికి ఉందని ఆరోపించారు. ఒకసారి చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ బిజెపితో జతకట్టి ముస్లింలకు క్రిస్టియన్ లకు తీవ్రమైన అన్యాయం చేస్తున్నారని స్వయంగా 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పని చేసిన చంద్రబాబు నాయుడు సిఏఏకి అనుకూలమని చెప్పడం సిగ్గుమాలిన చర్యగా వర్ణించారు మళ్లీ సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని ఈరోజు ప్రజల దగ్గరికి మరొక్కసారి మైనార్టీ సోదరులను మోసం చేయడానికి కంకణం కట్టుకున్నారని విమర్శించారు. ఇలాంటి దగాకోరు వైయస్సార్, టిడిపి కూటమిని ఓడించాలని ప్రజాస్వామ్య పరిరక్షణకై ఇండియా కూటమిని గెలిపించాలని ప్రజల కోసం పోరాటం చేసే ఎర్రజెండా పార్టీలకు ఓటు వేయాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శులు తాలూకా తిరుమలేష్, దస్తగిరి,పట్టణ కార్యదర్శి నాగరాజు ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఉదయ్, సిపిఐ నాయకులు సోమన్న, శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీతోనే అందరికీ సంక్షేమ ఫలాలు

విశాలాంధ్ర-కొలిమిగుండ్ల: తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే అర్హులైన అందరికీ అభివృద్ధి సంక్షేమ ఫలాలను అందిస్తామని నియోజకవర్గ టీడీపీ కో-ఆర్డినేటర్ వీఆర్.లక్ష్మిరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని కనకాద్రి పల్లిలో సర్పంచు శివశంకర్,పెద్దిరెడ్డి తదితర టీడీపీ నాయకులు కార్యకర్తలు కలసి టీడీపీ అధికారంలోకి రాగానే అమలు చేసే ఆరు గ్యారెంటీ పథకాలను ఇంటింటి వెళ్లి ప్రచారం నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల సంక్షేమాభివృద్ధి టీడీపీతోనే సాధ్యమన్నారు. **'బాబు షూరిటీ-భవిష్యత్తుకు గ్యారంటీ'**లో భాగంగా ఆరుపథకాలు అందిస్తామని తెలిపారు. టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బీసీ నియోజకవర్గ అభివృద్ధికి విశేషంగా కృషి చేయడంతో పాటు ప్రజలకు ఉపయోగపడే ఎన్నో సంక్షేమ పథకాలను గత టీడీపీ ప్రభుత్వ హయాంలో అందజేశారన్నారు. రాంకోకు భూములు కోల్పోయిన భూ బాధితులకు రెండవసారి పరిహారం ఇప్పించిన ఘనత బీసీకే దక్కుతుందన్నారు. నాపరాతి మీద ఆధారపడే వందలాది కుటుంబాలకు లబ్ధి చేకూరేలా రాయల్టీని బీసీ తగ్గించారన్నారు.ఎమ్మెల్యేగా బీసీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు.

పోలీసుల కవాతు

విశాలాంధ్ర-బేతంచెర్ల: సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఓటర్లకు భరోసా కల్పించాలని జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి, డోన్ డీఎస్పీ శ్రీనివాసరెడ్డి ఆదేశాలు, సూచనల మేరకు సీఐ ప్రియ తమ్ రెడ్డి, ఎస్సై శివశంకర్ నాయక్ ఆధ్వర్యంలో గురువారం కేంద్ర సాయుధ బలగాలు, పోలీస్ సిబ్బందితో కవాతు నిర్వహించారు. ఈకవాతు ప్రధాన రహదారులు, అంగళ్ళ బజారు,కోటపేట, అమ్మవారి శాల, సత్రం,కొత్త బస్టాండ్, సబ్ రిజిస్టర్ ఆఫీస్,శ్రీనగర్ కాలనీలవీధులగుండా పోలీసులు కవాతు నిర్వహిస్తూ ఓటర్లలో భరోసా నింపారు. సీఐమాట్లాడుతూ బేతంచెర్లతో పాటు, గ్రామాల్లో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఎవరైనా రా జకీయ నాయకులు ఓటర్లను ప్రభావితం చేసేలా వ్యవహరిస్తే చట్టపరమైన కఠినచర్యలు తప్పవన్నారు.

రైతులు జొన్న కేంద్రాలను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-వెలుగోడు : మండలంలోని రేగడ గూడూరు రైతుభరోసా కేంద్రంలో

నిర్వహించిన జొన్నకొనుగోలు కేంద్రాన్ని జిల్లా వ్యవసాయాధికారి మోహన్‌రావు, మార్క్ఫెడ్ జీఎం ఆది నారాయణ మార్కెట్ డీఎం నాగరాజు మరియు వెలుగోడు ఏవో పవన్ కుమార్ గురువారం పరిశీలించారు. అనంతరం రైతుభరోసా కేంద్రంలో రైతులతో మాట్లాడుతూ రబీలో సాగుచేసిన జొన్నపంటను ప్రభుత్వం కనీస మద్దతు ధరరూ.3,180 క్వింటాకు చొప్పున చెల్లించి కొనుగోలు చేసిందని, రైతులు రైతుభరోసా కేంద్రంలో రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి మార్కెట్ ద్వారా కొనుగోలు చేస్తుంది. ఇప్పటికే నంద్యాల జిల్లాలో 1218 మంది రైతులు రిజిస్ట్రేషన్ చేసుకోగా, 1,573 మెట్రిక్ టన్నుల జొన్నలు కొనుగోలు చేసినట్లు చెప్పారు. కావున రైతులు ఈ అవకాశం రైతులు సద్వినియోగం చేసుకోవాలని డీఏవో మోహన్ రావు తెలిపారు. ఈకార్యక్రమంలో రేగడ గూడూరు వ్యవసాయ విస్తరణ సిబ్బంది, గ్రామ రైతులు పాల్గొన్నారు..

30 గిరిజన కుటుంబాలు వైసీపీలో చేరిక

విశాలాంధ్ర-అవుకు: మండల కేంద్రమైన అవుకులోని 30 గిరిజన కుటుంబాలు

బనగానపల్లె నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆధ్వర్యంలో టీడీపీని వీడి వైసీపీలో చేరారు. రసూల్ నాయక్, జనార్ధన్ నాయక్, భీముడు నాయక్, వెంకటేష్ నాయక్, రాముడు నాయక్, ఎంరాముడు నాయక్, ఎం.వెంకటేష్ నాయక్, ఎం. లక్ష్మిదేవి బాయ్, ఎం.లక్ష్మీబాయి, ఎం.దేవిభాయి,ఎన్.శంకరమ్మభాయి, లక్ష్మీబాయి, ఎన్.రమణి భాయి,సోమ్లాభాయి,దేవిభాయి, నాగమ్మభాయి,హుసేనిభాయి, హుస్సేన్ నాయక్, వెంకటేశ్వరభాయి, దానిభాయి, ఎస్.లక్ష్మీబాయి, ముడావత్ దేవి భాయి, వి.దేవిభాయి,లక్ష్మీభాయి,చక్రిభాయి,లాల్కి భాయి, రాముడునాయక్‌లకు ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే కాటసాని మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హులైన ప్రతి పేదవానికి పార్టీలకు కులాలకు మతాలకు అతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడం జరిగిందని చెప్పారు. అంతే కాకుండా నియోజక వర్గం అన్ని విధాల అభివృద్ధి చెందడంతో వాటికి ఆకర్షితులై నేడు టీడీపీని వీడి వైసీపీలో చేయడం జరిగిందని చెప్పారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి సముచితస్థానం కల్పించడం జరుగుతుంది చెప్పారు. మే 13న జరగబోయే ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థిగా కాటసానిని ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి ని అత్యధిక మెజార్టీతో గెలిపించి కోరారు. ఈ కార్యక్రమంలో మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ కాటసాని తిరుపాల్రెడ్డి, అవుకు బలిజ సంఘం అధ్యక్షుడు కునుకుంట్ల రామన్న, సింగనపల్లి పుల్లారెడ్డి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఐకమత్యంగా పనిచేద్దాం పార్టీని గెలిపించుకుందాం

విశాలాంధ్ర - నంద్యాల: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ విజయానికి

ప్రతిఒక్కరూ ఐకమత్యంగా పని చేద్దాం పార్టీని గెలిపించుకుందామని మాజీ మంత్రి శిల్పా మోహన్‌రెడ్డి పిలుపునిచ్చారు. పట్టణంలోని 15వ వార్డుకు చెందిన యువత పెద్దఎత్తున వైసీపీ నాయకులు దాల్మిల్ అమీర్, సాయిరాం రెడ్డి, దాదా, కత్తి ఆధ్వర్యంలో మాజీ మంత్రి శిల్పా మోహన్‌రెడ్డి సమక్షంలో టీడీపీ నుండి దాదాపు 100 మంది యువకులు వైసీపీలో చేరడం జరిగింది. యువత తమశక్తి సామర్థ్యాలను పార్టీ భలోపేతానికి, విజయానికి అందించాలని పిలుపునిచ్చారు. ఈసందర్భంగా శిల్పా మోహన్‌రెడ్డి మాట్లాడుతూ ఈనెల 28వ తేదీ నంద్యాల పట్టణంలో వైసీపీ అధ్యక్షుడు వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి చేపడుతున్న మేమంతా సిద్ధం సభను విజయ వంతం చేయాలని పిలుపునిచ్చారు. యువత తమ శక్తి సామర్థ్యాలను పార్టీ విజయానికి వినియోగించాలని, అనేక మందిని పార్టీ వైపు ఆకర్షించి ఓటు బ్యాంక్‌గా మలచాలని కోరారు. శ్రీనాథ్, అక్రమ్, వినోద్, ఖాజ, సుధీర్, నాని, నాయాబ్, ఇర్ఫాన్, పవన్, గణేష్, మిత్రులు పార్టీలో చేరారు.

హత్యా రాజకీయాలను ప్రోత్సహించం..

విశాలాంధ్ర-చాగలమర్రి : మండలంలో మహబూబ్‌వలి కుటుంబీకులమైన తాము ఏనాడు హత్యా రాజకీయాలను ప్రోత్సహించ లేదని జిల్లా జేసిఎస్ కోఆర్డినేటర్ షేక్ బాబూలాల్ తెలిపారు.గురువారం చాగలమర్రి పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ చాగలమర్రిలో తామెప్పుడు హత్యా రాజకీయాలను ప్రోత్సహించ లేదని,అభివృద్ధి,ప్రశాంతతే కోరుకుంటామన్నారు.వేలంపాట సందర్భంగా జరిగిన హత్య కు తనకు ఎలాంటి సంబంధం లేదని,సంబంధం ఉందని రుజువు తాను దేనికైన సిద్ధమని తెలియజేసారు.అమాయకులను ప్రోత్సహించి కత్తులను ఇచ్చి తమ ఇంటి ముందుకు పంపించిందేవరో పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించి అమాయకులను ప్రోత్సహించిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో ఎంపీపీవీరభద్రుడు,మండల కన్వీనర్ కుమార్ రెడ్డి,వైస్ ఎంపీపీ రఫి,ఉపసర్పంచ్ సోహెల్,మండల కోఆప్షన్ సభ్యుడు ఇబ్రహీం,మార్కెట్ యార్డు డైరెక్టర్ జాబీర్,వైసీపీ నాయకులు గేట్లమాబు, ఖాధర్‌బాష, ఎంపీటీసీ ఫయాజ్, బ్రాందీన్, పెయింటర్ షరీఫ్, షబ్బీర్, గోవిందయ్య, సర్పంచు గోవిందయ్య, అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

పకృతి వ్యవసాయంపై శిక్షణ

విశాలాంధ్ర-బనగానపల్లె : యాగంటిపల్లి కృషి విజ్ఞాన కేంద్రంలో రెండు రోజుల పాటు ప్రకృతి వ్యవసాయంపై రైతు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగా గురువారం ముగింపు కార్యక్రమం నిర్వహించి సర్టిఫికెట్స్‌ను రైతులకు అందించారు. ఇందులో భాగంగా ఏపీ సి.ఎన్.ఎఫ్, డీపీఎం, నరేంద్రరెడ్డి, సీనియర్ సైంటిస్ట్ జి.ధనలక్ష్మి పాల్గొని ప్రకృతి వ్యవసాయం ఆవశ్యకతను వివరించి, పెట్టుబడి ఖర్చులు తగ్గించుకుని నాణ్యమైన దిగుబడులు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సైంటిస్ట్ బాలరాజు , సైంటిస్ట్ రమణయ్య, సైంటిస్ట్ సుధాకర్ ,కెవికె శాస్త్రవేత్తలు క్రిష్ణమూర్తి, రవిగౌడ్, లక్ష్మిప్రియ, మరియు వివిధ గ్రామాల నుండి 40 మంది రైతులు పాల్గొన్నారు.

ఈవీఎంల పనితీరుపై సంపూర్ణ అవగాహన పొందండి-జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర - నంద్యాల: పోలింగ్ రోజు ఈవీఎంల పనితీరుపై సమస్యలు తలెత్త కుండా సంపూర్ణ శిక్షణ పొంది పోలింగ్, సహాయ పోలింగ్ అధికారులకు శిక్షణ నివ్వాలని జిల్లా స్థాయి మాస్టర్లను, మాస్టర్ ట్రైనర్లను జిల్లా కలెక్టర్ డా.కె. శ్రీనివాసులు ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లోని వైయస్సార్ సెంటినరీ హాలులో ఈవీఎంల పనితీరుపై జిల్లా, అసెంబ్లీ స్థాయి మాస్టర్ ట్రైనర్ల శిక్షణా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్వో ఎ.పద్మజ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.కె.శ్రీనివాసులు మాట్లాడుతూ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు పోలింగ్ అధికారులు ఈవీఎం యంత్రాల పనితీరుపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలన్నారు. బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్, వివి ఫ్యాట్‌ల పనితీరుపై సంపూర్ణ శిక్షణ పొందాలని జిల్లా, అసెంబ్లీ స్థాయి మాస్టర్ ట్రైనర్లను ఆదేశించారు. ఎలాంటి సందేహాలు ఉన్నా, శిక్షణ తరగతుల్లో మాస్టర్ ట్రైనర్లచే నివృత్తి చేసుకోవాలని హితవు పలికారు. శిక్షణ తరగతులను అర్థం చేసుకుని ఎన్నికల విధులకు సంబంధించిన అన్ని అంశాలపై పరిపూర్ణమైన అవగాహన, ఏజెంట్ల సమక్షంలో మాక్ పోల్ నిర్వహించిన అనంతరం తప్పనిసరిగా ఇన్ఫర్మేషన్ మొత్తం క్లియర్ చేసుకోవాలన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎంలను మొదటి రాండమైజేషన్ పద్ధతిలో అసెంబ్లీ నియోజకవర్గాలకు, రెండో రాండమైజేషన్ పద్ధతిలో పోలింగ్ కేంద్రాలకు కేటాయిస్తామన్నారు.

టీడీపీ జెండా ఎగరవేస్తాం-టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అఖిలప్రియ

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : రానున్న ఎన్నికల్లో నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ జెండా ఎగరవేస్తామని ఆపార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అఖిల ప్రియ,తాలూకా యువ నాయకులు భార్గవ రామ్ పేర్కొన్నారు. పట్టణంలోని ఆచారి కాలనీకి చెందిన కత్తి శ్రావణి, వెంకటేశ్వరరెడ్డి, బ్రహ్మయ్య, శ్రీకాంత్ రెడ్డి, గౌతమ్‌కౌశిక్‌తో పాటు మరో 15 కుటుంబాలు వైసీపీ వీడి భూమా అఖిలప్రియ, భార్గవరామ్ సమక్షంలో టీడీపీలో చేరారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తమపై అపార నమ్మకము ఉంచి పార్టీలో చేరిన వారికి అండగా ఉంటామన్నారు.

టీడీపీలోకి మాయలూరు మాజీ ఉప సర్పంచు

ఉయ్యాలవాడమండలం మాయలూరు గ్రామానికి చెందిన మాజీ వైస్ సర్పంచ్ మహేశ్వర రెడ్డి తో పాటు కానాల భాస్కర్ రెడ్డి, నంద్యాల వెంకటేశ్వరరెడ్డి, నందీశ్వరరెడ్డి, సుదర్శన్ రెడ్డి, కిషోర్‌రెడ్డి, రసమస్వామిరెడ్డి, జగదీశ్వరరెడ్డితో పాటు దాదాపు 20 కుటుంబాలు వైసీపీని వీడి భూమా విఖ్యాత్‌రెడ్డి సమక్షంలో టీడీపీలో చేరారు. వారికి కండువాలు కప్పి పార్టీలోకి జగత్ విఖ్యాత్ రెడ్డి ఆహ్వానించారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి, అక్క అఖిల ప్రియ గెలుపుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అనంత విద్యాసంస్థల అధినేత అనంత రామ సుబ్బారెడ్డి, కూడాల నారాయణరెడ్డి తదితరులు ఉన్నారు.

వైసీపీ నాయకులు టీడీపీలో చేరిక..

విశాలాంధ్ర-నంద్యాల రూరల్ : నంద్యాల నియోజకవర్గ పరిధిలోని

గోస్పాడు మండలంలోని వైసీపీకి చెందిన సుమారు 400 మంది టీడీపీలోకి నంద్యాల అసెంబ్లీ అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్‌ఫరూక్, టీడీపీ జిల్లా అధ్యక్షులు మల్లెల రాజశేఖర్‌గౌడ్, మాజీ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ ఏవి సుబ్బారెడ్డి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి అడ్వకేట్ తులసిరెడ్డి, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఏవిఆర్ ప్రసాద్‌సమక్షంలో గోస్పాడు మండలంనీ శ్రీనివాసరెడ్డి (జిన్ని శీను) ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. ఫరూక్ పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఈవైసీపీ ప్రభుత్వాన్ని ప్రజలు ఛీ కొడుతున్నారన్నారు. ప్రజలకు మంచి చేస్తానని నవరత్నా పథకాలు ప్రవేశపెట్టి ఏ ఒక రత్నం కూడా పూర్తిగా అమలు చేయకుండా ప్రజలకు మొండిచేయి చూపించరని వారు విమర్శించారు. గోస్పాడు మండల కన్వీనర్ కాటంరెడ్డి తులసీశ్వర్‌రెడ్డి, వీరసింహారెడ్డి, మిద్దె ఉసేని, వంటల గల భాస్కర్ రెడ్డి, మాజీఎంపీటీసీ ఉసేని, సర్పంచ్ బాలన్న, గోస్పాడు విశ్వనాథ్‌రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, ఫారుక్ హుస్సేన్, చింతల సుబ్బరాయుడు, యాలూరు వెంకట్ రెడ్డి మరియు గోస్పాడు నాయకులు పాల్గొన్నారు.

టీడీపీ అభ్యర్థి కోట్లను ఆశీర్వదించండి

విశాలాంధ్ర-బేతంచెర్ల :తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కోట్ల జయ సూర్య ప్రకాశ్‌రెడ్డిని ఆశీర్వదించాలని తనయ కోట్ల చిత్రమ్మ కోరారు. గురువారం పట్టణంలోని 7 వార్డు, కోటపేట కాలనీలలో **'బాబు షూరిటీ-భవిష్యత్తు గ్యారెంటీ'**లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ టీడీపీ ప్రవేశ పెట్టిన సూపర్ సిక్స్ పథకాలు అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగ పడతాయన్నారు. ఈకార్యక్రమంలో నంద్యాల పార్లమెంటు ఉపాధ్యక్షుడు పోలూరు వెంకటేశ్వర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షురాలు బుగ్గన ప్రసన్న లక్ష్మి,మండల సీనియర్ నాయకులు భీమేశ్వర్ రెడ్డి,జాక్రిలబేగ్, తిరుమలేష్ చౌదరి,రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి రవీందర్ నాయక్, రాష్ట్ర క్రిస్టియన్ సెల్ కార్యదర్శి మేకల నాగరాజ్,రూబెన్,కౌన్సిలర్ అంజి, సర్పంచులు శ్రీనివాసులు,నాగరాజు,మోహన్‌గౌడ్, దస్తగిరి, జనసేన నాయకులు చల్లా మద్దిలేటిస్వామి, నాగరాజు, రామకృష్ణ, రవి,మధు, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రాభివృద్ధి జగన్ తోనే సాధ్యం

విశాలాంధ్ర-కొత్తపల్లి: రాష్ట్రాభివృద్ధి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తోనే సాధ్యమని నందికొట్కూరు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దార సుధీర్ అన్నారు. గురువారం మండలం లోని ముసలమడుగు పాత మాడుగుల గ్రామాల్లో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఇంటింటి పరిచయ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి జగన్మోహన్ రెడ్డి తోనే సాధ్యమని తెలిపారు. గత ఎన్నికల్లో తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడు ప్రజలకు ఇచ్చిన హామీలను ఎంతవరకు అమలు చేశాడో ప్రజలందరికీ తెలుసు అని మరో మారు మోసపూరిత హామీలతో ప్రజల వద్దకు వస్తున్నారని మీరు ఇచ్చిన హామీలు ఏమయ్యాయి అంటూ మీరే నిలదీయాలంటూ మోసపోవద్దని ప్రజలకు పిలుపునిచ్చారు. రానున్న ఎన్నికల్లో తనకు ఓటు వేసి గెలిపించాలన్నారు. మీ కుటుంబంలో మంచి జరిగి ఉంటే ఓటు వేయాలని ప్రజల ముందు మాట్లాడిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని తెలిపారు. టిడిపి ప్రభుత్వం లాగా మధ్యవర్తుల ప్రమేయం లేకుండా అర్హులైన పేద ప్రజలకు నేరుగా పథకాలు అందించిన ఏకైక ముఖ్యమంత్రి అన్నారు. తెల్లవారుతుండంగానే అవ్వ తాతలకు ఇంటి వద్దకే వెళ్లి తలుపు తట్టి పెన్షన్ పంపిణీ చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో మళ్లీ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావడం తథ్యం అన్నారు. కార్యక్రమంలో జడ్పిటిసి సోమల సుధాకర్ రెడ్డి మండల వైసీపీ కన్వీనర్ సుధాకర్ రెడ్డి నాగంపల్లి సొసైటీ చైర్మన్ గౌరు జనార్ధన్ రెడ్డి మండల మాజీ వైస్ ఎంపీపీ మహబూబ్ బాషా నాగంపల్లి సొసైటీ మాజీ చైర్మన్ రామ సుబ్బారెడ్డి సర్పంచ్ జమీలాభి ఎంపీటీసీలు బాలరాజు శివన్న సచివాలయాల మండల కన్వీనర్ నాగలక్ష్మి రెడ్డి మండల కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ గౌస్ వైసివి నాయకులు మున్నా సల్లు మూసా కలీముల బాబు రెడ్డి నూరులా నారాయణరెడ్డి లింగస్వామి నాగన్న వెంకటేష్ కృష్ణుడు అచ్చిరెడ్డి నాగ ఎల్లయ్య శ్రీనివాసులు యాదవ్ పరశురాముడు రామలింగారెడ్డి పలువురు పాల్గొన్నారు.

లక్ష్మీ నరసింహ స్వామి పల్లకికి పూజ

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : ప్రముఖ పుణ్యక్షేత్రమైన అహోబిలంలో బ్రహ్మోత్సవాల సందర్భంగా లక్ష్మీ నరసింహస్వామి పల్లకిని గురువారం తెలుగుదేశం పార్టీ మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు గూడూరు సంజీవ రాయుడు మోశారు. అనంతరం ఇంటి వద్దకు విచ్చేసిన మోహిని అలంకారంలో ఉన్న స్వామి పల్లకికి ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం శ్రీకృష్ణదేవరాయ కాపుబలిజ నిత్య అన్నదానం సత్రంలో రాయల్ కాప్స్ రాష్ట్ర గౌరవ సలహాదారుడు గూడూరు సంజీవరాయుడు, రాయల్ కాప్స్ ఆంధ్ర తెలంగాణ యువ పొలిటికల్ ప్రెసిడెంట్ అంగం శివ రాయల్(జర్నలిస్ట్), తుమ్మల నవకాంత్ (సాఫ్ట్ వేర్), రాయల్ కాప్స్ మండల అధ్యక్షులు బండి రామచంద్రుడు మరియు సత్రం కమిటీ సభ్యులు మాట్లాడుతూ బ్రహ్మోత్సవాల సందర్భంగా అహోబిలానికి లక్షల మంది భక్తులు వస్తూపోతూ ఉంటారన్నారు. అడవులను రక్షించి పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరి పైన ఉందన్నారు. గురువారం అటవీ దినోత్సవం సందర్భంగా శ్రీకృష్ణదేవరాయ కాపు బలిజ నిత్య అన్నదాన సత్రంలో చుట్టూ అధ్యక్షులు శెట్టివిజయ్ కుమార్ ఆదేశాల మేరకు వందల చెట్లను నాటిస్తున్నామన్నారు. అహోబిలం అటవీ ప్రాంతంలో మంటలు వేసి అడవిని దహించవద్దని, అడవులను కాపాడాలన్నారు. ప్రస్తుతం అహోబిలం లక్ష్మి నరసింహ స్వామీ బ్రహ్మోత్సవాలు జరుగుతున్న దృష్ట్యా భక్తులు, వ్యాపారులు స్వామీ వారి అటవీ ప్రాంతంలో మంటలు వేయరాదని, అడవిని కాపాడాలని సూచించారు. అడవులు పర్యావరణ పరిరక్షణకు దోహద పడతాయన్నారు.

ఈ విషయాన్ని భక్తులు, వ్యాపారులు గమనించాలన్నారు.

ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణకు అందరూ సహకరించాలి

విశాలాంధ్ర-చాగలమర్రి: త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా శాంతి భద్రతలకు ప్రతిఒక్కరూ సహకరించాలని ట్రైనీ డీఎస్పీ రఘువీర్,ఎస్సై రమణయ్యలు కోరారు. గురువారం చాగలమర్రిలో ఆధ్వర్యంలో బిఎస్ఎఫ్ దళాలు, పోలీసులుకవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోవు అసెంబ్లీ,పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ప్రజలు ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించు కోవాలన్నారు. సమస్యాత్మకమైన గ్రామాలలో ఎలాంటి ఘర్షణలు లేకుండా ఆయా రాజకీయ పార్టీ నాయకులు,ప్రజలు శాంతి పద్ధతులకు సహకరించాలన్నారు. ప్రతిఒక్కరూ ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకునేలా అధికారులు, పోలీసులు సహకరిస్తారని తెలిపారు.

టీడీపీలోకి భారీగా చేరిక

విశాలాంధ్ర-నందికొట్కూరు: నందికొట్కూరు నియోజకవర్గంలో అధికార పార్టీ

కి ఊహించని షాక్ తగిలింది. నందికొట్కూరు మున్సి పాలిటీ పరిధిలోని మారుతీ నగర్‌లో తెలుగుదేశం పార్టీ మైనార్టీ నాయకులు జమీల్ ఆధ్వర్యంలో గురువారం వైసీపీ నాయకులు ఎమ్మెల్యే ఆర్థర్ ముఖ్యఅనుచరులు తాటిపాటి అయ్యన్న తన అనుచరులతో కలసి నంద్యాల పార్లమెంట్ టీడీపీ ఇంచార్జి మాండ్ర శివానందరెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. మాండ్రశివానంద రెడ్డి వారికి టీడీపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా వారు నందికొట్కూరు టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి జయసూర్యను భారీ మెజార్టీతో గెలిపిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఏసేపు, మాధవరం శేషన్న, రవి,కేశాలు, శ్రీనివాసులు, తేనే మరియమ్మ, షేక్ అబీదా, గురుబాబు, పద్మ తలారి రాముడు టీడీపీ పార్టీలో చేరారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు మాండ్ర సురేంద్ర నాథ్ రెడ్డి, టీడీపీ పట్టణ అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్, మాజీ ఎంపీపీ ప్రసాద్ రెడ్డి, గుండం రమణా రెడ్డి, మాజీ కౌన్సిలర్ మూర్తుజా వలి , తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షుడు మద్దిలేటి, టీడీపీ నాయకులు రామయ్య, నాగాలూటి బాబు సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నియమావళి తప్పనిసరి- ఈవోపీఆర్డీ

విశాలాంధ్ర-రుద్రవరం : ప్రస్తుతము ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున

ఎన్నికల నియమావళి తప్పనిసరిగా పాటించాలని పంచాయతీ కార్యదర్శులకు ఈవోపీఆర్డీ శ్రీనివాస శర్మ సూచించారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామ పంచాయతీలో ఇంటి పన్నులు నీటి కుళాయిల పన్నులు త్వరగా వసూళ్ల పూర్తి చేయాలన్నారు. గ్రామ వాలంటీర్లను ఇంటి పన్నులు వసూళ్ల ఇతర ప్రభుత్వ కార్యకలాపాలకు వారిని ఉపయోగించుకోవద్దన్నారు. అనంతరం ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ప్రమోద్ మాట్లాడుతూ వేసవి కారణంగా గ్రామాల్లో ఎక్కడైనా నీటిసమస్య ఉన్నట్లయితే వెంటనే ఆ సమాచారాన్ని తెలియజేయాలన్నారు. గ్రామాల్లో కొత్తగా బోరుబావులను అధికారుల అనుమతి లేకుండా వేయకూడదు అన్నారు. ఎవరైనా నిబంధనలను అతిక్రమించి బోరుబావులు వేయించినట్లయితే అటువంటి వారిపై చర్యలు తప్పవన్నారు.సమావేశంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం

విశాలాంధ్ర - పాములపాడు: మండల కేంద్రమైన పాములపాడులోని ఎంపి

యుపి ఉర్దూ పాఠశాలలో ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల అధికారి డి.సావిత్రి ఆధ్వర్యంలో పోషణ పక్వాడ- 2024 ఉచిత ఆయుష్ వైద్య , ఆరోగ్య అవగాహ శిబిరం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉచిత ఆయుష్మాన్ ఆరోగ్య శిబిరంలో ఆయుర్వేద వైద్యాధికారిణి డా.డి.సావిత్రి మాట్లాడుతూ విద్యార్థులువేసవికాలంలో వడదెబ్బ నుండి కాపాడుకొనుటకు ఎండలు ఎక్కువ తిరగకుండా గొడుగులు,క్యాంపులు ఉపయోగించుకోవాలని వీటిని మజ్జిగ అధికంగా తీసుకోవాలని సరైన ఆహారం తీసుకోవాలని తెలియజేశారు. మానసిక, శారీరిక అభివృద్ధి కొరకు వ్యాయామము, యోగ మొదలగు విషయములను విద్యార్థులకు తెలిపారు. ఆయుర్వేద మందులను ఉచితముగా విద్యార్థులకు, ఉపాధ్యాయులకు పంపిణీ చేశారు.

వైసీపీని వీడి సైకిల్ చెంతకు..

విశాలాంధ్ర-బనగానపల్లె : వైసీపీని వీడి 125 కుటుంబాలు స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బీసీ జనార్దన్‌రెడ్డి సమక్షంలో పార్టీ కండువాకప్పుకున్నారు. కొలిమి గుండ్ల మండలం నందిపాడుకు చెందిన వైసీపీ నాయకులు నాగేశ్వర్ రెడ్డి, సూర్యనారాయణ రెడ్డి, గొల్ల బాలయ్య తిరుమలరెడ్డి తదితర వైసీపీ 45 కుటుంబాలు, సంజామల మండలం ఆర్.లింగందిన్నె గ్రామానికి చెందిన వైసీపీ ఉప సర్పంచు లత, భర్త అన్నెం పరమేశ్వర్ రెడ్డి, అన్నెం వెంకటసుబ్బారెడ్డి ఆధ్వర్యంలో 80 కుటుంబాలు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ పార్టీల చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 22, మార్చి 2024

ఎన్నికల నియమావళిని తుంగలో తొక్కిన కృష్ణగిరి ఎస్సైని సస్పెండ్ చేయాలి

విశాలాంధ్ర- కర్నూలు: అధికార పార్టీకి తొత్తులుగా వ్యవహరిస్తున్న కృష్ణగిరి ఎస్సై చంద్రశేఖర్ రెడ్డిని సస్పెండ్ చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.రామ చంద్రయ్య డిమాండ్ చేశారు. గురువారం ఎన్నికల కంట్రోల్ రూమ్ సూపరింటెండెంట్‌కు కృష్ణగిరి ఎస్సైపై ఫిర్యాదు చేశారు. కృష్ణగిరి మండలంలోని సోత్రం ఎర్రగుడికి చెందిన చాకలి నరసింహుడును ఈనెల 17న స్టేషన్‌కు పిలిపించి, సీపీఐ నుండి వైసీపీలో చేరాలని బెదిరించి, లాఠీతో కొట్టి అక్రమ కేసులుపెట్టడం దారుణమన్నారు. ఇదే స్టేషన్లో గతంలో పని చేసిన సదరు ఎస్సైని ఎన్నికల్లో అధికారపార్టీకి అనుకూలంగా ఉంటాడన్న నమ్మకంతో రెండు నెలల క్రితం జరిగిన బదిలీల్లో తిరిగి ఇక్కడికి బదిలీ చేసుకున్నారు. ఎస్సై చంద్రశేఖర్‌రెడ్డి విధుల్లో ఉంటే మండలంలో ఎన్నికలు సక్రమంగా జరగవని కళాపథంగా పేర్కొన్నారు. అధికారపార్టీకి స్టేషన్ అడ్డాగా మారిందన్నారు. ఎన్నికలు సజావుగా జరగాలంటే ఎస్సైపై సస్పెండ్ వేటు వేయాలని డిమాండ్ చేశారు. అనంతరం సంబంధిత అధికారికి వినతిపత్రం సమర్పించారు.సీపీఐ నాయకులు కారన్న, రవిమోహన్, నాగరాజు, సంజీవుడు, రామాంజనేయులు, పరమేశ్వరరెడ్డి, కత్తి సుంకన్న తదితరులున్నారు.

పశువుల సంతనూ వదలని అధికార పార్టీ వైసీపీ నాయకులు

▶ జకాయతి పేరుతో రైతులను దోపిడీ చేస్తున్న వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి- సీపీఐ పట్టణ కార్యదర్శి రంగన్న

విశాలాంధ్ర-ఎమ్మిగనూరు: ఎమ్మినూరుపట్టణంలో ప్రతి ఆదివారం నిర్వహించే పశువుల సంతను కూడా వదలకుండా అధికార పార్టీ నాయకులు జకాయతి పేరుతో రైతును నిలుపు దోపిడీ చేస్తున్నారని,తక్షణమే జకాయతి దోపిడిని అరికట్టాలని సీపీఐ పట్టణ పట్టణ కార్యదర్శి జి రంగన్న డిమాండ్ చేశారు. గురువారం స్థానిక సీపీఐ కార్యాలయంలో సీపీఐ మంత్రాలయం నాయకులు భాస్కర్ యాదవ్‌తో కలసి జి.రంగన్న విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మిగనూరు పట్టణంలో నిర్వహించే పశువులసంతకు మన రాష్ట్రం నుండే కాక కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల నుండి కూడా పశువులు సంతకు తీసుకురావడం జరుగుతుందన్నారు. ఇక్కడ వసూలు చేసే జకాయతీనీ నిబంధనలకు విరుద్ధంగా, రైతుల నుండి అడ్డదిడ్డంగా దండుకుంటున్నారని, మరోవైపు రైతులకు కనీస సౌకర్యాలు కల్పించలేకపోవడంతో సంతకు వచ్చే రైతులు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని వారు తెలిపారు.ఆదివారం, పశువుల,గొర్రెల సంతలో ఒకరోజులో రూ.50 లక్షల వరకు వ్యాపారం జరుగుతుందని, సంతకొచ్చే పశువులకు మాత్రమే జకాయతి కింద రూ. 100లు వసూలు చేయాలని నిబంధన ఉందని,కానీ తిరిగి వెళ్లే పశువులకు రహదారి పేరిటరూ.60 నుండి 70లు అక్రమంగా వసూలు చేయడం జరుగుతుందని, పైగా సంతలో కొంత మంది వ్యాపారులు సిండికేట్‌గా మారి వీరి దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లుతుందని వారు తెలిపారు. సంతలో ఇంత పెద్ద ఎత్తున దోపిడీ జరుగుతున్న సంబంధిత అధికారులు స్పందించకుండా చోద్యం చూస్తున్నారని, ఇప్పటికైనా అధికారులు స్పందించి రైతులను మోసం చేయకుండా నిబంధనల ప్రకారం జకాయతి వసూలుతో పాటుగా కనీస మౌలిక వసతులు కల్పించాలని లేని పక్షంలో సీపీఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కొనసాగిస్తామని హెచ్చరించారు.

వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక సంతలో ప్రచారం

వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక ఆదివారం సంతలో ఓట్ల కోసం ప్రచారం చేసిందే తప్ప,అక్కడ జరుగుతున్న జకాయితీ దోపిడిపై స్పందించకపోవడం బాధాకరమని ఓట్లు సీట్లు ముఖ్యం కాదని రైతులను దోపిడి నుండి రక్షించడమే ముఖ్యమని సిపిఐ పట్టణ కార్యదర్శి రంగన్న తెలిపారు. ఈకార్యక్రమంలో సీపీఐ నాయకులు సమీవుల్లా, మల్లికార్జున గౌడ్, ఖాజా, సుంకన్న, రవి, కృష్ణ,రామంజి,అజార్, తదితరులు పాల్గొన్నారు.

దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు ఎన్నికల విధులకు మినహాయింపునివ్వాలి

విశాలాంధ్ర-ఆదోని రూరల్ : త్వరలో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న ఉపాధ్యాయు లకు ఎన్నికల విధుల నుంచి మినహాయింపు ఇవ్వాలని ఎస్టీయూ ఉపాధ్యాయులు రాష్ట్ర కౌన్సిలర్ వీరచంద్ర యాదవ్, పట్టణ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు రవి, భీమరాజు, వెంకట రామిరెడ్డి ,శ్రీరాములు పలువురుతో కలిసి ఉప విద్యాధికారి వెంకట రమణారెడ్డికి గురువారం వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దీర్ఘకాలిక వ్యాధులైన క్యాన్సర్, మానసిక ఆరోగ్యం,గుండె జబ్బులు, ఊపిరితిత్తులు, మూత్రపిండాలు వంటి వ్యాధులతో బాధపడుతూ చికిత్స పొందుతున్న ఉపాధ్యాయులకు అంగవైకల్యం,60 ఏళ్ల పైబడిన, బాలింత ఉపాధ్యాయునిలకు ఎన్నికల విధుల నుంచి మినహాయింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జీవో ఎంఎస్ నంబర్ 37 ఏప్రిల్ 20, 2023 పది తరగతి ఇన్విజిలేటర్ విధుల రెమ్యూనరేషన్ మరియు 10వ తరగతి స్పాట్ వాల్యూయేషన్ పెంచిన అమౌంట్ను సకాలంలో మంజూరు చేయాలని కోరారు.

నాటుసారా స్వాధీనం.. ఒకరు అరెస్టు

విశాలాంధ్ర- తుగ్గలి: మండల కేంద్రమైన మద్దికెర పోలీస్ స్టేషన్ పరిధిలో రాబోయే సాధారణ ఎన్నికలు ప్రశాంతంగా జరగాలని ఎస్సై రమేష్‌బాబు తన సిబ్బందితో కలసి నాటు సార మరియు కర్ణాటక మద్యంపై విస్తృత దాడులు నిర్వహించగా కొండంబావి వీధిలో ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకొని అతని వద్ద నుండి 150 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకొని అతని అరెస్ట్ చేసి రిమాండ్ పంపినట్లు ఎస్.ఐ రమేష్ బాబు తెలిపారు.

పల్లెదొడ్డి బిఎల్వో ఎవరు..?

విశాలాంధ్ర-దేవనకొండ : మండల పరిధిలోని పల్లెదొడ్డి గ్రామంలో గత కొంత కాలంగా 263 బూతు నెంబర్ కు సంబంధించి బిఎల్వోగా ఎవరిని నియమించారని ఐటీడీపీ మండల అధ్యక్షులు జి.రామాంజినేయులు ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులను అడగ్గా పొంతన లేని సమాధానం చెప్పుతూ కాలయాపన చేస్తూన్నాన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికలు దగ్గర పడటంతో ఇంకా 30 రోజుల్లో కావస్తున్న బిఎల్వో లేని కారణంగా గ్రామంలో అయోమయం వ్యక్తతం చేస్తున్నారు. దీనిపైన అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాల్సిందిగా గ్రామస్తులు కోరుతున్నారు. మూడు నెలల నుంచి జరుగుతున్న ఓటర్ వెరిఫికేషన్ నూతన ఓటర్ నమోదు దరఖాస్తులను తిరస్కరిస్తూ నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తున్నారని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు.తక్షణమే పల్లె దొడ్డికి బిఎల్వోను నియమించి సమస్యలు పరిష్కరించాలని కోరారు.

ఎన్నికలకు ప్రతిఒక్కరూ సహకరించాలి

తుగ్గలి-విశాలాంధ్ర: ప్రజలు నిర్భయంగా తన ఓటుహక్కును వినియోగించు కోవాలని ప్రజల భద్రతకు భరోసా కల్పించేందుకే ఫ్లాగ్‌మార్చ్ నిర్వహిస్తున్నట్లు పత్తికొండ రూరల్ సీఐ ప్రవీణ్ కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం తుగ్గలి, జొన్నగిరి పోలీస్ స్టేషన్ పరిధిలోని రాతన, జొన్నగిరి గ్రామాల్లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు.ఈ సందర్భంగా సీఐమాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్నందున సహస్ర సేవాబల్ సిబ్బందితో కలిసి పోలీసులు ప్రజల భద్రతకు భరోసా కల్పించేందుకు కవాతు నిర్వహించడం జరుగుతుందని అన్నారు.గ్రామాల్లో ఎటువంటి అల్లర్లు జరగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అందరూ సహకరించాలని తుగ్గలి, జొన్నగిరి ఎస్సైలు మల్లికార్జున,రామాంజనేయులు విజ్ఞప్తి చేశారు.

ప్రారంభమైన పాలీసెట్ దరఖాస్తు

విశాలాంధ్ర- కర్నూలు ఎడ్యుకేషన్: 2024 25 విద్యాసంస్థలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అన్ని పాలిటెక్నికల్ వివిధ డిప్లమా కోర్సుల్లో ప్రవేశం కోరుతున్న అర్హులైన అభ్యర్థులు ఆన్లైన్లో ద్వారా దరఖాస్తు చేసుకునేందుకు ఆహ్వానం అర్హత ఎస్సీ లేదా తస్స మన పరీక్ష నందు ఉత్తీర్ణత ఏప్రిల్, మే 2024లో హాజరు కాబోతున్న విద్యార్థులు కూడా అర్హులు. ఓబీసీ విద్యార్థులకు దరఖాస్తు రుసుము రూ.400లు కాగా, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు రూ.100లు మాత్రమే దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఏప్రిల్ 5 లోపు పాలీసెట్ ప్రవేశపరీక్ష నిర్వహించుటకు ఏప్రిల్ 27కు పూర్తి వివరాలకు వెబ్సైట్ http:// aps bted.ap.gov.inను సందర్శించవచ్చు.అంతర్జాలంలో దరఖాస్తు దాకాలు http://pdycetap.nic.in ను సందర్శించి మీ సందేశంలో నివృత్తికి చరవాణి 99495 71971, 94948 34320లను సంప్రదించాలని జిల్లా కో-ఆర్డినేటర్, ప్రిన్సిపాల్ చక్రవర్తి గవర్నమెంట్ పాలిటెక్నిక్ ఫర్ మైనారిటీస్ తెలిపారు.

మధ్య దళారీ వ్యవస్థ లేకుండానే సంక్షేమ పథకాలు

విశాలాంధ్ర - కోడుమూరు: మధ్య దళారీ వ్యవస్థ లేకుండానే సంక్షేమ పథకాలు నేరుగా లబ్ధిదారులకు అందించిన ఏకైక ప్రభుత్వం వైసీపీ యేనని కుడా చైర్మన్ కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి, కోడుమూరు అసెంబ్లీ వైసీపీఅభ్యర్థి ఆదిమూలపు సతీష్‌లు పేర్కొన్నారు. గుడూరు మండలంలోని చనుగొండ్లలో గురువారం వారు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. గ్రామ శివారులోని దర్గాలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ప్రతిఇంటికి జగనన్న సంక్షేమ పథకాల కరపత్రలను అందజేశారు.అనంతరం వారంతా గ్రామంలోని ఆయా వీధులన్నీ కలియ తిరుగుతూ ఇంటింటికి వెళ్లి విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.కార్యక్రమంలో సర్పంచు మాధవస్వామి, గోవిందరెడ్డి, తులసిరెడ్డి, సోమేశ్వరరెడ్డి,పాల దస్తగిరి,మక్బూల్ భాష తదితరులు పాల్గొన్నారు.

మొదలైన తాగునీటి కష్టాలు-నిర్లక్ష్య ధోరణితో అధికారులు

దేవనకొండ: తాగునీటి అవస్థలు పడుతున్న దృశ్యం

గోనెగండ్ల : అగ్రహారంలో నీటికోసం ఖాళీ బిందెలతో ఎదురు చూస్తున్న మహిళ

విశాలాంధ్ర - దేవనకొండ : వేసవి వచ్చేసింది. మండే ఎండలకు తోడు నీటి కొరత జనానికి ఇబ్బందులు తెచ్చిపెడుతోంది దేవనకొండ మండలంలో నిపలు గ్రామీణ ప్రాంతాల ప్రజలు గుక్కెడు నీటికోసం జనం అలాడిపోతున్నారు. తాగునీటి సరఫరాలో నీటివనరులు, లేదా సాంకేతిక సమస్యలు ఉంటే ట్యాంకర్లతో అయినా సరఫరా చేస్తారు కానీ మండల అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారు అని తాగునీరు సరఫరా కాకపోవడంతో నీటికి 15 రూపాయలు వెచ్చించి తాగునీరు ను కొనుగోలు చేస్తున్నారు.వేసవి వచ్చిందంటే చాలు ఇక్కడ గుక్కెడు నీళ్లు కరువే. ఎద్దులబండ్లలో డ్రమ్ములు పెట్టుకొని నీళ్ల తెచ్చుకోవడం,2 కిలోమీటర్లు వెళ్లి వ్యవసాయ బోరు బావి దగ్గర నీరు తెచ్చుకోవడం అధికారులకు ప్రతి ఏటా కనిపించే దృశ్యాలు. సైకిళ్లపై బిందెలు పెట్టుకొని పొలాలకు వెళ్లి నీరు తెచ్చుకోవడం గ్రామీణ ప్రాంతాల్లో సర్వసాధారణం.నీటి సమస్య ఉంటే ఆర్ డబ్ల్యు ఎస్ అధికారులు ట్యాంకర్లతో సరఫరా చేసేవారు. ఈ ఏడాది వేసవిలో నీటివనరులు అడుగంటి పోయినా అధికారుల్లో చలనం లేదు. కనీసం ప్రజాప్రతినిధులు ప్రాతినిధ్యం వహించడం లేదు. కనీసం స్పృహ కూడా లేదు. ఏడాది పొడవునా మండలంలో చాలా గ్రామాల్లో నీటి ఎద్దడి తప్పడం లేదు గ్రామీణ ప్రజలు నీటికోసం నరకయాతన అనుభవిస్తు. మండలంలోనూ పలు గ్రామాల్లో ఇదే పరిస్థితి. ఏ నాయకుడు వెళ్లినా ఆయా గ్రామాల ప్రజలు కోరేది నీటి సమస్య తీర్చాలని జలాశయాలు ఒట్టి పోయినా, గుక్కెడు నీటి కోసం జనం తహతహలాడుతున్నా అధికారుల్లో చలనం లేదు ఆర్థిక స్థోమత వున్నా, లేకున్నా క్యాన్ నీళ్ల రూ.15లు చొప్పున కొనాల్సి వస్తోంది. ప్రతి ఎన్నికల్లో మండలంలో తాగునీటి సమస్య పరిష్కరిస్తామని ఇచ్చేది వాగ్దానంగానే మిగిలిపోతుంది. ఆ తరువాత తమ బాధలు వినేవాళ్ళు లేరంటున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం వ్యక్తం చేస్తున్నారు.

అగ్రహారంలో తాగునీటి సమస్యను తీర్చండి

గోనెగండ్ల: మండల పరిధిలోని అగ్రహారంలో తాగునీటి సమస్యను తీర్చాలని గ్రామస్తురాలు ఉసేనమ్మ ఆవేదన వ్యక్తం చేసింది. అగ్రహారం గ్రామంలో లో త్రాగునీటి సమస్య తీవ్రంగా ఉంది.గ్రామంలో నీటి ట్యాంకు ఒకటే ఉన్నందువల్ల జనాభా పెరగడంతో నీటిసమస్య ఏర్పడింది.అయితే గ్రామంలో బోర్లు తప్ప వేరే మార్గం లేదు.వేసవి కాలం కావడంతో నీరు కూడా తగ్గడంతో గ్రామస్తులు వ్యవసాయ బోర్లును ఆశ్రయిస్తున్నారు.రోజు తాగునీరు వ్యవసాయ బోర్ల నుంచి తెచ్చుకోవాలంటే తీవ్రఇబ్బందిగా ఉందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైన సంబంధిత అధికారులు స్పందించి అగ్రహారం గ్రామానికి తాగునీటి తీర్చాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ఆలూరు గడ్డపై టీడీపీ జెండా ఎగరవేస్తాం

విశాలాంధ్ర-హెరాలగుంద : ఆలూరు గడ్డపై తెలుగుదేశం పార్టీ జెండా ఎగరవేస్తామని ఆపార్టీ సీనియర్ నాయకుడు బి.మల్లికార్జున పేర్కొన్నారు. ఎల్లార్తిలో గురువారం తన స్వగృహారంలో జరిగిన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 30 ఏళ్ళ నుండి టీడీపీ ఎమ్మెల్యే గెలవలేదని ఈసారి ఎన్నికల్లో నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల నాయకులు ఏకతాటిపై నిలిచి పార్టీ ఎమ్మెల్యే గెలిపించుకుంటామన్నారు.చంద్రబాబు హాయంలోనే రాష్ట్ర అభివృద్ధి జరిగిందని తాలూకా అభివృద్ధి జరిగిందన్నారు. సీఎం జగన్ పరిపాలనలో ప్రజలు విసిగెత్తిపోయారని సైకో పాలన ఎప్పుడు విడిపించుకుందామని ప్రజలు ఎదురుచూస్తున్నారన్నారని ఆయన ఎద్దేవా చేశారు. ఎన్నికల్లో ప్రజలు సైకో వద్దు సైకిల్ ముద్దు అంటూ ఓటు వేయడానికి సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు ఎన్నికల్లో 110 స్థానాలు టీడీపీ కైవసం చేసుకుని రాష్ట్రంలో అధికారంలోకి వస్తుందని మళ్లీ ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేస్తారని ధీమా వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు గెలవాలంటూ నియోజకవర్గంలో అన్ని మండలాల్లో పర్యటించారన్నారు. సీఎంగా బాబుకొనసాగితే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని కేంద్రంతో పోరాడి నిధులు సాధించే సత్తా ఉన్న నాయకుడు బాబు అని కొనియాడారు.

ఓటరు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోండి

విశాలాంధ్ర- కర్నూలు : నియోజకవర్గంలోని ఓటర్లు తమ ఓటు హక్కును స్వేచ్ఛగావినియోగించుకోవాలని పాణ్యం నియోజకవర్గ ఆర్వో/ జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య పేర్కొన్నారు. గురువారం కల్లూరు మండలంలోని షరీన్ నగర్ నందుగల పీఎస్ 14,పీఎస్ 15 పోలింగ్ స్టేషన్ లను పరిశీలించారు. అనంతరం స్వీప్ కార్యక్రమాల్లో భాగంగా కల్లూరు మండలం షరీన్ నగర్ లోని జిల్లా పరిషత్ హైస్కూల్ నుండి కల్లూరు ఎంఈఓ ఆఫీస్ వరకు నిర్వహించిన ఓటర్ల అవగాహన ర్యాలిలో పాణ్యం నియోజకవర్గ ఆర్వో/జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కల్లూరు తహసీల్దార్ ముని వేలు, బూత్ స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

పాము కాటుకు వ్యక్తి మృతి

విశాలాంధ్ర-తుగ్గలి: మండ ల కేంద్రమైన తుగ్గలికి చెందిన కోతిరాళ్ల వెంకట్రాముడు కుమారుడు శ్రీనివాసులు (30) పాముకాటుతో మృతి చెందినట్లు సమాచారం. శ్రీనివాసులు వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగించే వాడని తనకు భార్య సుధారాణి, ఇద్దరు కుమారులు అయితే తన ఒక కుమారుడు కూడా పాము కాటు తోనే 3 సంవత్సరాల క్రితం మృతి చెందాడని ఇప్పుడు శ్రీనివాసులు కూడా పాము కాటుతోనే మృతి చెందడం పట్ల కుటుంబంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది.

ప్రజాస్వామ్యాన్ని కాపాడే ఆయుధం ఓటు హక్కు- జిల్లా కలెక్టర్ డా జి.సృజన

విశాలాంధ్ర - ఆదోని : ప్రజాస్వామ్యాన్ని కాపాడే ఆయుధం ఓటు హక్కు అని అటువంటి ఆయుధాన్ని ప్రజలందరూ ఖచ్చితంగా వినియోగిం చుకొని ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటరే అందరికంటే ముఖ్యం అనే విషయాన్ని తెలియజేయాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ డా.జి.సృజన పేర్కొన్నారు. గురువారం ఆదోని మున్సిపల్ గ్రౌండ్ నుండి భీమా సర్కిల్ వరకు స్వీప్ ఓటు హక్కు అవగాహన ర్యాలీ కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ కృష్ణకాంత్‌తో కలిసి జిల్లా కలెక్టర్ డా.జి.సృజన జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా యంత్రాంగం తరుపున ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు వినియోగించుకోవడం, ఓటు యొక్క ప్రాముఖ్యతను ఆదోని ప్రజలందరికీ తెలియచేయడమే ఈర్యాలీ యొక్క ముఖ్య ఉద్దేశమన్నారు. ఓటు వేయడం ప్రజలందరి బాధ్యత అని, ఓటు హక్కును పూర్తిస్థాయిలో వినియోగించుకునే సమయంలో ఏవైనా ఆటంకాలు ఎదురవొచ్చు అది వ్యవస్థ రూపంలోకావచ్చు, బయట నుంచి వచ్చే ప్రలోభాలు కావచ్చు అటువంటి భయాలు ఏవి లేకుండా ఒక స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రజలందరూ వారికి ఇష్టమైన వారికి ఓటు వేసే విధంగా వాతావరణం కల్పించడం మా బాధ్యత అని కలెక్టర్ తెలిపారు. ఆదోని పట్టణ వాసులందరూ కూడా వారి బాధ్యతగా మే 13న జరిగే పోలింగ్‌కి ఎక్కువ సంఖ్యలో ముందుకు వచ్చి ఓటుహక్కుని వినియోగించుకోని మన భవిష్యత్తును నిర్దేశించుకునే విధంగా ప్రజాస్వామ్యానికి సహకరించాలని కోరారు. వ్యవస్థ, జిల్లా యంత్రాంగం తరపున ఓటర్లకి ఎటువంటి అసౌకర్యాలు గాని, ఇతరుల నుండి భయం, ప్రలోభాలకు గాని లోను కాకుండా ఒక మంచి సురక్షితమైన పర్యావరణం అందిస్తామనే భరోసా కల్పించుట కొరకు ఈరోజు ఫ్లాగ్ మార్చ్ తో పాటు, ప్రజలు ఎన్నికల్లో పాల్గొని ఓట్ హక్కును వినియోగించుకోవాలనే ర్యాలీని నిర్వహించుకోవడం జరిగిందన్నారు. ప్రజలందరూ ఇళ్లలో కూర్చోకుండా, బయటకు వచ్చి పెద్ద ఎత్తున బాధ్యతతో పోలింగ్ లో పాల్గొనాలని, ఎటువంటి లోపాలు జరగకుండా చూసుకునే బాధ్యత మా మీద ఉందని కలెక్టర్ ప్రజలందరికీ విజ్ఞప్తి చేశారు. మెప్మా సభ్యులు కావచ్చు, పిల్లలు కావచ్చు " ఓటు హక్కు మన ఆయుధం" అనే నినాదాల ద్వారా ఈరోజు ఏ విధంగా అయితే ప్రజలందరికీ తెలియజేస్తున్నారో అటువంటి ఆయుధాన్ని ప్రజలందరూ ఖచ్చితంగా వాడాలని, ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటరే అందరికంటే ముఖ్యం అనే విషయాన్ని మరొక్కసారి తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఇప్పటివరకు మీ ఓటు హక్కు ఉన్నదో లేదో చూసుకోవాలని, ఒకవేళ లేదంటే ఏప్రిల్ 15వ తేదీ వరకు ఎన్రోల్ చేయించుకొనుటకు సమయం ఉన్నందున ఎన్రోల్ చేసుకోవాలని కలెక్టర్ ప్రజలకు సూచించారు. ఈ సందేశాన్ని ఆదోనిలో ఉండే ప్రజలందరికీ చేరే విధంగా పబ్లిసిటీ చేయాలని మీడియా వారిని కోరారు. అనంతరం జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ మాట్లాడుతూ మే 13 వ తేదీన ఎన్నికలు జరగనున్నాయన్నారు. ప్రజలు ఎవ్వరికీ భయపడకుండా స్వేచ్ఛగా వారి ఓట్ హక్కును వినియోగించుకోవాలని కోరారు. భద్రత పరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలను తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆదోని సబ్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ,ఆదోని డిఎస్పీ శివ నారాయణస్వామి, ఆదోని తహసిల్దార్ హసీనా సుల్తానా, ఆదోని మునిసిపల్ కమిషనర్ రామచంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మంత్రాలయం : భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.జి.సృజన ఓటర్లకు పిలుపునిచ్చారు. గురువారం మంత్రాలయం మండలం రచ్చుమర్రి గ్రామంలోని మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాల లోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాన్ని జిల్లా ఎస్పీ కృష్ణకాంత్‌తో కలసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను పరిశీలించి అక్కడ ఉన్న ఓటర్లతో మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎవరు వ్యక్తిగత తగాధలను ఎన్నికల మధ్యలోకి తీసుకొని రాకూడదని, ఎన్నికలు మన భవిష్యత్తును నిర్ణయించడంతో పాటు మన రాబోయే తరాలకు మార్గాన్ని నిర్దేశిస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించు కోవడంతో పాటు ఓటు హక్కును ప్రశాంతంగా వినియోగించుకునేలా చూడడం దేశపౌరులుగా మన బాధ్యత అన్నారు. అదే విధంగా ఓటర్ల భద్రత కోసం పోలింగ్ కేంద్రాల వద్ద బలగాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.జిల్లా ఎస్పీ మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో పలు పోలింగ్ కేంద్రాలలో గొడవలు జరిగినందుకు గాను పలు పోలింగ్ కేంద్రాలను సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలుగా గుర్తించి వాటి వద్ద కేంద్ర బలగాలను ఏర్పాటు చేయడం జరుగుతోందన్నారు. ఓటర్లు ఎన్నికల సమయంలో ఎటువంటి ప్రలోభాలకు గురికాకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. అదే విధంగా ఓటర్లలో ఉన్న భయాన్ని తొలగించడానికి గాను ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగిందన్నారు.కార్యక్రమంలో మంత్రాలయం ఆర్ఓ మురళీధర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఇలా అయితే ఎలా.. సాగునీరు అందేదెలా..!

విశాలాంధ్ర-హెరాలగుంద: మార్లమడికిలో నిర్మించిన చెక్ డ్యాం నిర్మించడంతో నీరు నిల్వ ఉండడమే కాక భూగర్భ జలాలు పెరుగు తాయనీ, తద్వారా పంట పొలాలకు సాగు నీరు అందుతాయని అందరూ వెయ్యి కళ్లతో ఎదురు చూశారన్నారు. అయితే వారి ఆశలకు నీళ్ల చల్లుతూ చెత్త చెదారం, ఏపుగా పెరిగిన ముళ్లపొదలు, పూడికతో నిండిపోవడంతో నీరు నిల్వ ఉండకుండా నీరు వృథా పోతున్నాయని ప్రజలు ఆరోపించారు. చెక్ డ్యాంకు పెద్ద రంధ్రం పడటంతో చుక్క నీరు నిల్వ లేకుండా చెక్ డ్యాం ఖాళీగా ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.పూడికతో చెక్‌డ్యాం నిండిపోవడంతో వర్షాకాలంలో వచ్చిన నీరువచ్చిన విధంగా వెళుతున్నాయన్నారు. సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని నీరు చెక్‌డ్యాం లోని పూడికను ఎత్తివేసి నీరు నిల్వ ఉండేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేశారు.

ఇద్దరు దొంగలు అరెస్ట్

విశాలాంధ్ర - ఆదోని : కర్నూలు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఆదోని సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ పర్యవేక్షణలో గురువారం ఇద్దరు దొంగలను అరెస్టు చేసి వారి వద్ద నుండి రూ.38 వేలు స్వాధీనం చేసుకోవడం జరిగిందని రెండవ పట్టణ సీఐ గోపి తెలిపారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ఆదోని పట్టణం రోషన్ లాడ్జికి ఎదురుగా ఉన్న వెంకటేశ్వర టీ షాప్ దగ్గర తిరుపతి జిల్లా, శ్రీకాళహస్తి పట్టణానికి చెందిన ఇద్దరు పిక్ పాకెట్స్ దొంగలైన అమాస శ్రీను, మునిరాజా అను వ్యక్తులను రెండు రోజుల క్రితం ఆదోని పట్టణం మున్సిపల్ స్కూల్ గ్రౌండ్ సమీపంలో పిక్ పాకిటింగ్కు పాల్పడిన నేరాలలో అరెస్టు చేసి వారి వద్ద నుండి రూ. 38వేలను స్వాధీనం చేసుకొని వారి యొక్క నేర వాంగ్మూలమును రికార్డు చేసి, కోర్టుకు రిమాండ్ నిమిత్తం పంపడం జరిగినది. ఈ అరెస్టులో ఆదోని టూ టౌన్ ఎస్సై మరియు వన్టౌన్ సీఐ ఇంకా సిబ్బంది పాల్గొన్నారు.

బీసీ కులస్తుల అభివృద్ధి టీడీపీతోనే సాధ్యం

విశాలాంధ్ర-కోసిగి: బీసీ కులస్తులు అభివృద్ధి చెందా లంటే తెలుగు దేశం పార్టీ ప్రభుత్వంతోనే సాధ్యమని మంత్రాలయం కూటమి అభ్యర్థి రాఘవేంద్రరెడ్డి అన్నారు. గురువారం స్థానిక దుద్దికి వెళ్లే రోడ్డులో నాలుగు మండలాల నాయకులు, కార్యకర్తలతో పరిచయ సభ ఏర్పాటు చేశారు. చింతలగేని. నర్సిరెడ్డిల అధ్యక్షతన, చూడి ఉలిగయ్య, ముత్తురెడ్డి, పల్లెపాడు. రామిరెడ్డి, తోవి రామకృష్ణ, ఎన్.రామకృష్ణారెడ్డి, సురేష్‌నాయుడుల ఆధ్వర్యంలో సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూజగన్ పేరు చెప్పడం మాని మీపేరు చెప్పి ఓట్లు అడిగే దమ్ముందానీ వైసీపీ ఎమ్మెల్యేలకు సవాల్ విసిరారు. కొంతమంది చెడు ప్రయత్నలను తిప్పికొట్టాలన్నారు. ఒక్కరోజు వేసే ఓ టుమనల్ని ఐదేళ్లు కాపాడుతుందన్నారు.ఒక ఓటు ఎమ్మెల్యేకు, మరో ఓటు ఎంపీకు వేసి, వేయించి టీడీపీని గెలిపించు కుందామన్నారు. కోవర్టని నిరూపిస్తే రాజకీయా సన్యాసం తీసుకుంటామన్నారు. రాఘవేంద్రరెడ్డిని అసెంబ్లీకి తప్పకుండ పంపుతామన్నారు.ఈఎన్నికల్లో మీఓటును ఆశా మాషిగా తీసుకోవద్దని, ఆయనతో పాటు మనందరం కూడా అభ్యర్థుల మేనన్నారు.ఈకార్యక్రమంలో యువ నాయకులు ఎన్.రాకేష్‌రెడ్డి, సొట్ట య్య, షోరూం వీరేష్, వాల్మీకి మధు, జనసేన మధు, హనుమేష్, సిద్దా ప్పన్న, ఎరిగేరి రామలింగ నాయకులు, కార్యకర్తలు, జనసేన నాయ కులు పాల్గొన్నారు.

వాము కింటా గరిష్ట ధర 33,333

విశాలాంధ్ర- జిల్లా పరిషత్తు : కర్నూలు మార్కెట్ కు గురువారం 763 క్వింటాళ్ల దిగుబడులు రాగా క్వింటా కనిష్ట ధర 1,169 మధ్య ధర 22,642 గరిష్ట ధర 33, 333 పలికింది. 2,666 క్వింటాళ్ల ఉల్లి దిగుబడులు రాగా, క్వింటా కనిష్ట ధర 297 మధ్యధర 859 గరిష్ట ధర 1,351 పలికింది. 710 క్వింటాల్లా ఎండుమిర్చి దిగుబడులు రాగా క్వింట కనిష్ట ధర 1,599 మధ్యధర 13,599 గరిష్టతర 16,201 వ్యాపారస్తులు కొనుగోలు చేశారు. శనిగలు 5,769 ఆముదం 5,611 మొక్కజొన్నలు 2,124 కందులు 9,861 కొనుగోలు చేశారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

వాణిజ్య రంగంలో మార్పులపై అవగాహన తప్పనిసరి

రైల్వే సూపరింటెండెంట్ దొరస్వామి

విశాలాంధ్ర - నంద్యాల: విద్యార్థులకు వాణిజ్య రంగంలో మార్పులు. ఇ-కామర్స్, ఇ-బ్యాంకింగ్ పై రాష్ట్ర స్థాయి అవగాహన సదస్సు నిర్వహించినట్లు కళాశాల చైర్మన్ డాక్టర్ జి రామకృష్ణారెడ్డి తెలిపారు. వాణిజ్య విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఫెస్ట్ ను రామకృష్ణ డిగ్రీ (అటానమస్) కళాశాల చైర్మన్ డాక్టర్ జి రామకృష్ణారెడ్డి, రైల్వే సూపర్డెంట్ దొరస్వామిలు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ రామకృష్ణ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు నూతన టెక్నాలజీలు, ట్రెండింగ్ గురించి వివరిస్తూ విద్యార్థులకు వాణిజ్య రంగంలో మార్పులు. ఇ-కామర్స్, ఇ-బ్యాంకింగ్, ఆన్‌లైన్ బ్యాంకింగ్, జీఎస్టీ వంటి వాణిజ్యంలో వివిధ రంగాలను సంబంధించి తగినంత పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని విద్యార్థులకు సూచించారు. శ్రీ రామకృష్ణ డిగ్రీ (అటానమస్) కళాశాలలో వాణిజ్య విభాగం విద్యార్థులు తమ నైపుణ్యాలను ప్రదర్శించేందుకు వివిధ వేదికలను కల్పిస్తుందన్నారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన వి. దొరస్వామి మాట్లాడుతూ వృత్తిలో వృద్ధి సాధించడం ఎలా అనే అంశంపై ప్రసంగించారు. విద్యార్థులకు పరీక్షలలో ఏకాగ్రత ఎలా పెట్టాలనే సూచనతో తన ప్రసంగిస్తూ ప్రస్తుతం వాణిజ్య విద్యార్థులకు మార్కెట్‌లో ఉన్న అవకాశాలు, ఉన్నత విద్య దేశంలో, విదేశాల్లో ఉన్న వివిధ అవకాశాలను ఆయన వివరించారు. కన్వీనర్ డాక్టర్ డి పుల్లయ్య మాట్లాడుతూ విద్యార్థుల సృజనాత్మక, సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించడానికి ఈ యంగ్ కామర్స్ ఫెస్టును నిర్వహించబడిందన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల, కర్నూలు జిల్లాలో ఉన్న ఎనిమిది కళాశాల నుంచి విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం వాణిజ్య శాస్త్రానికి సంబంధించి క్విజ్, పవర్ పాయింట్ ప్రజెంటేషన్, పోస్టర్ ప్రజెంటేషన్, కల్చర్ ఆక్టివిటీస్ వంటి పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ప్రముఖుల చేతుల మీదుగా బహుమతులు, సర్టిఫికెట్లు అందజేశారు.

ఇంటింటికి బాబు సూపర్ సిక్స్ పథకాలు - టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బీసీ

విశాలాంధ్ర- కోవెలకుంట్ల :మండల కేంద్రమైన కోవెలకుంట్ల లో గురువారం బస్టాండ్ ఏరియాలో ఇంటింటికి బాబు సూపర్ సిక్స్ కార్యక్రమంలో పాల్గొన్న బీసీ జనార్దన్ రెడ్డి. ఈ సందర్భంగా బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ మోసం అనే మాటకు ప్రాణం వచ్చి ప్యాంటు చొక్కా వేసుకుంటే అచ్చం జగన్ మోహన్ రెడ్డి లా ఉంటుంది, ప్రతి పేదకు సొంతిల్లు కట్టిస్తానని నమ్మించి గెలిచి సీఎం అయ్యాక దారి లేని ముంపపొదలలో లేఅవుట్లు వేయించాడు జగన్ వాటితోనే ఉద్ధరిస్తున్నట్లు డ్రామాలాడుతూ అందిన కాడికి అయినవారికి దోచి పెట్టారు పేరు గొప్ప కాలనీలు ఊరు దిబ్బ పనులతో పేదల సొంతింటి కలను జగన్ కుప్పకూల్చారని ఆరోపించారు. బీసీ జనార్దన్ రెడ్డి, కోవెలకుంట లో జరిగిన బాబు సూపర్ 6 కార్యక్రమంలో బీసీ జనార్దన్ రెడ్డి పాల్గొని ఇంటింటికి తిరిగి వైసీపీ వైఫల్యాలను గుర్తు చేస్తూ అవగాహన కల్పించారు. ప్రజా వేదికను ఉద్దేశించి బీసీ మాట్లాడుతూ జగనన్న కాలనీల పేరట కొండలు, గుట్టలు, పల్లప్రాంతాలు వేయించి పేదలకు తామే ఇల్లు కట్టిస్తామన్న మాటను మరిచి , మూడు అప్పన్న పేరిట లబ్ధిదారుల జీవితాలలో జగన్ మూడు ముక్కలాట ఆడుకున్నారు.జగన్ రెడ్డి ముఖ్యమంత్రి కాకముందు ఐదేళ్లలో పాతిక లక్షల ఇల్లు కట్టిస్తాం అనిప్రగల్భాలు పలికి ఐదేళ్ల తర్వాత తిరిగి చూసుకుంటే జగన్ రెడ్డి కోటలు కట్టుకున్నారు కానీ పేదలకు మాత్రం ఇంటి పందిరి కూడా వేయలేదు. బల్లులు కూడా గుడ్లు పెట్టని గుట్టల్లో వంకల్లో డొంకల్లో స్థలాలు ఇచ్చి జగనన్న కాలనీలు కట్టేసాం అంటూ డప్పు కొట్టుకుంటూ ఊరేగుతున్నారు వైసీపీ నాయకులు అని ఆరోపించారు.అలాగే చంద్రబాబు ప్రకటించిన 6 పథకాలను ఇంటింటికి తిరిగి ప్రజలకు మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, జనసేన నాయకులు కార్యకర్తలు, ప్రజలు, బీసీ అభిమానులు పాల్గొన్నారు.

ప్రమాద బాధితులకు ఆర్థిక సాయం

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : పట్టణంలోని కుమ్మరి కొట్టాలలో ఇటీవల సంభవించిన అగ్నిప్రమాదంలో నలుగురు సర్వం కోల్పోయి నిరాశ్రయులుగా మారారు. అగ్నిప్రమాదంలో షేక్ బాష, వెంకటలక్ష్మమ్మ, ఆది లక్షమ్మ, మహేష్ లకు చెందిన గుడిసెలు అగ్నికి ఆహుతి అయ్యాయి. విషయం తెలిసి స్పందించిన విజయ మిల్క్ డెయిరీ చైర్మన్ ఎస్.వి జగన్మోహన్‌రెడ్డి ఆళ్లగడ్డలోని తన స్వగృహంలో గురువారం బాధితులకు ఒక్కొక్కరికి రూ.5 వేల ప్రకారం నలుగురికి రూ.20వేలు అందించి ఉదారతను చాటుకున్నారు. ఈ సందర్భంగా ఎస్వి జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఆళ్లగడ్డ ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రారెడ్డి ద్వారా బాధితులకు మరింత సాయాన్ని అందించేందుకు కృషి చేస్తామన్నారు. బాధితులు అధైర్యపడవద్దని, అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని సూచించారు. బాధితులకు ఏ ఇబ్బంది వచ్చిన తన దృష్టికి తెస్తే స్పందించేందుకు సిద్ధంగా ఉంటానని జగన్ మోహన్ రెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ మున్సిపాలిటీ కౌన్సిలర్ నరసింహులు, రాజారెడ్డి, శేఖర్ రెడ్డి, సిద్ధం రెడ్డి భాస్కర్ రెడ్డి, చక్రపాణిరెడ్డి, ఎస్వీ. ప్రతాపరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రాణి రుద్రమదేవి ఉత్తమ సేవా పురస్కర అవార్డు గ్రహీత

విశాలాంధ్ర -కర్నూలు ఎడ్యుకేషన్ :అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని జాతీయ ఉత్తమ మహిళా సేవ పురస్కార మాక్స్ గ్లోబల్ ఫౌండేషన్ వారు హైదరాబాద్ రవీంద్ర భారతి నందు రాణీ రుద్రమదేవి జాతీయ సేవా పురస్కరా అవార్డు మహోత్సవం జరిగింది. కర్నూలు నగరంలో ఉన్న సాయి సుబ్బయ్య రవీంద్ర విద్యాసంస్థల డైరెక్టర్ పొల్లూరి పావని ఆంగ్ల భాష నందు జాతీయ స్థాయిలో ఆంగ్ల రచయితగా వేరువేరు కవితలు రాసి పురస్కారాలు అందుకున్నారు. పరిశీలించి ఫౌండేషన్ వారు ఇంగ్లీష్ లిటరేచర్ నందు నేషనల్ అవార్డు ప్రకటించి రవీంద్ర భారతి నందు సన్మానం చేశారు. ఈ సన్మాన కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా రశ్మి తాకూర్ మిస్ ఆసియా ఇంటర్నేషనల్ మిస్ ది ప్లానెట్ ముఖ్య వర్యులు అతిథులుగా కల్పనా పొన్నం ఇటుబెర్ కల్పనా ముచ్చట్లు దాసరి పార్వతి సరిగమప సింగర్ జీ తెలుగు చేతుల మీదుగా అవార్డు పొందడం జరిగింది తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ పర్యవేక్షణాధికారిగా పక్కీర

విశాలాంధ్ర -అవుకు: రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలో ఉత్తమ పర్యవేక్షణ అధికారిగా అవుకు మండలం కునుకుంట్ల గ్రామానికి చెందిన జే. పక్కీర ఎంపికయ్యారు. ఉత్తమ పర్యవేక్షణ అధికారిగా ఎంపికైన పక్కీర విశాలాంధ్రతో చర్వాణిలో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలో ఉత్తమ పర్యవేక్షణ అధికారిగా విజయవాడలో ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమల రావు నుండి ప్రశంసా పత్రం అందుకున్నట్టు తెలిపారు. 2014లో ఏపీఎస్ఆర్టీసీలో ఉద్యోగంలో చేరిన ఆయన బనగానపల్లి,ఆళ్లగడ్డ, కడప,డోన్ డిపోలో పనిచేస్తూ ప్రస్తుతం అనంతపురం జిల్లా రాయదుర్గం డిపోలో పర్యవేక్షణ అధికారిగా విధులు నిర్వహిస్తున్నారు. తమ గ్రామానికి చెందిన పక్కీర ఉత్తమ పర్యవేక్షణ అధికారిగా ఎంపిక కావడంతో గ్రామస్తులు,స్నేహితులు, బంధువులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

వేణుగోపాల స్వామి అలంకారంలో జ్వాలా నరసింహుడు

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : ప్రముఖ పుణ్యక్షేత్రమైన అహోబిలం నరసింహస్వామి సన్నిధిలో బ్రహ్మోత్సవాలు 46వ పీఠాధిపతి ఆధ్వర్యంలో వైభవంగా జరుగుతున్నాయి. అందులో భాగంగా గురువారం ఎగువ అహోబిలంలో శ్రీ భూదేవేరులతో వేణుగోపాల అలంకారంలో చిన్నికృష్ణునిగా కొలువైన జ్వాల నరసింహ స్వామి భక్తులకు దర్శనమిచ్చారు. ప్రత్యేక పూజల అనంతరం గ్రామోత్సవం నిర్వహించారు. రాత్రి జ్వాల నరసింహ స్వామి పొన్నచెట్టు వాహనంపై కొలువుదిరి భక్తులకు దర్శనమిచ్చారు. ప్రత్యేక పూజలు అనంతరం గ్రామోత్సవం నిర్వహించారు. దిగువ అహోబిలంలో జరిగిన బ్రహ్మోత్సవ కార్యక్రమాలలో భాగంగా గురువారం మోహిని అలంకారంలో ప్రహ్లాద వరద స్వామి అలరించారు. మోహిని అలంకారంలో ఉన్న ప్రహ్లాద వరద స్వామి వారిని పల్లకిలో కొలువుంచి ఆలయం వద్ద నుంచి అహోబిలం మఠం వద్దకు ఊరేగింపు నిర్వహించారు. అక్కడ పీఠాధిపతి పూజలు చేసి స్వామివారికి పట్టు వస్త్రం సమర్పించారు. అనంతరం నవనారసింహులలో ఒకరైన చత్రవట నరసింహస్వామి ఆలయానికి వేంచేశారు. రాత్రి ప్రహ్లాద వరద స్వామి శరభ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో జిపిఏ సంపత్, ఓఎస్డి శివప్రసాద్, కమ్యూనికేషన్ ఆఫీసర్ సేతు రామన్ తదితరులు పాల్గొన్నారు.

డౌన్ సిండ్రోమ్ పిల్లల్లో ఎదుగుదల తక్కువగా ఉంటుంది

విశాలాంధ్ర-నంద్యాల అర్బన్: డౌన్ సిండ్రోమ్ పిల్లలలో ఎదుగుదల తక్కువగా ఉంటుందని నంద్యాల జిల్లా వైద్యాధికారి ఆర్.వెంకటరమణ తెలిపారు. నంద్యాల జిల్లా వైద్యశాఖ, జిల్లా సత్వర బాలల శిశు సంరక్షణ కేంద్రం ఆధ్వర్యంలో గురువారం ప్రపంచ డౌన్ సిండ్రోమ్ దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఆర్.వెంకటరమణ మాట్లాడుతూ శరీరంలో క్రోమోజం లోపంతో డౌన్ సిండ్రోమ్ వస్తుందని అన్నారు. డౌన్ సిండ్రోమ్ వల్ల పిల్లలలో ఎదుగుదల తక్కువగా ఉంటుందని చేతి, కాళ్ళ వేళ్ళు పొట్టిగా ఉంటాయని ముక్కు, కళ్ళ నుండి నీరు కారుతూ ఉంటుందన్నారు. ఇలాంటి లక్షణాలున్న పిల్లలకు డౌన్ సిండ్రోమ్ ఉందని గుర్తించి తల్లిదండ్రులు ఆ పిల్లలను జిల్లా సత్వర బాలల శిశు సంరక్షణ కేంద్రానికి పంపించాలని ఆయన కోరారు. నిపుణులైన డాక్టర్లు ఉంటారని వారి ఆధ్వర్యంలో చికిత్స అందించడం జరుగుతుందని డి.ఎం.హెచ్. ఓ తెలిపారు. ఈ సందర్భంగా పిల్లలకు ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన పిల్లలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పిల్లల విభాగం అధికారి డాక్టర్ అరుణ జ్యోతి, డాక్టర్ కాంతారావు, సంరక్షణ కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటుదాం- పర్యావరణాన్ని కాపాడుదాం

విశాలాంధ్ర -రుద్రవరం: ప్రతి ఒక్కరూ విధిగా విరివిగా మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుకుందామని రుద్రవరం రేంజ్ అధికారి శ్రీపతి నాయుడు అన్నారు . గురువారం స్థానిక అటవీ శాఖ కార్యాలయంలో జాతీయ అటవీ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటారు.సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా వన్యప్రాణులను, అడవులను సంరక్షించుకోవడం ప్రతీ ఒక్కరు బాధ్యతగా గుర్తించాలని ప్రస్తుతం ఉష్ణోగ్రతలు పెరుగుతున్నందున ప్రతి ఒక్కరూ వారి పరిసరాల ఆవరణంలో మొక్కలు నాటాలన్నారు. అటవీ ప్రాంతంలో చెట్లు నరకడం, తగలబెట్టడం, వన్య ప్రాణులకు హాని కలిగించడం లాంటివి చేస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు . వన్య ప్రాణుల సంరక్షణకు ఎగువ అహోబిలంలో బేస్ క్యాంపులు ఏర్పాటు చేశామన్నారు. ప్రస్తుతం అహోబిలం క్షేత్రంలో బ్రహ్మోత్సవాలు జరుగుతున్నందున పాములేటయ్య క్షేత్రం వెళ్లే భక్తులు అప్రవత్తంగా ఉండాలని సూచించారు. బేస్ క్యాంపుల వద్ద కేవలం ద్విచక్ర వాహనాలు మాత్రమే అనుమతిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్షన్ అధికారి నాగరాజు, ఫారెస్ట్ బీట్ అధికారులు రామకృష్ణ, నరసింహారెడ్డి, సిబ్బంది ఖాన్ ,నాగేంద్రయ్య సురేంద్ర గౌడ్, మేస్త్రీలు నరసింహ, కిట్టు, సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అంతర్రాష్ట్ర బండలాగుడు పోటీలు ప్రారంభం

విశాలాంధ్ర -నందికొట్కూరు: నంద్యాల జిల్లా నందికొట్కూరు మండల పరిధిలోని కొణిదెల గ్రామంలో శ్రీశ్రీమత్కోణిదేల శ్రీభ్రమరాంబ మల్లికార్జున స్వామి వారి తిరుణాల ఉత్సవాలను పురస్కరించుకుని గురువారం అంతర్రాష్ట్ర ఎద్దులు బండలాగుడు పోటీలను ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ పోటీలను గ్రామ సర్పంచ్ కొంగర నవీన్ ముఖ్య అతిథిగా హాజరై బండలాగుడు పోటీలను ప్రారంభించారు. ఈ పోటీలకు వివిధ రాష్ట్రాల నుంచి 13 జతలు రావడం జరిగింది. ఈ పోటీలు హోరాహోరీగా నువ్వా నేనా రీతిలో ప్రజల కేరింతల మధ్య కొనసాగాయి. విజేతలు ఇంకా తెలియాల్సి ఉంది. కార్యక్రమంలో కమిటీ సభ్యులు వడ్డే రంగస్వామి, సాలె షాలన్న, సీపీఎం రాజు ,కొంగర అయ్యన్న, గ్రానైట్ కొంగరరాజు, గోగుల నాగశేషులు, చేపల మహేశ్వర, పి.వుల్లయ్య, పర్వతాలు, బోయ నరసింహ, సిద్దయ్య , తదితరులు పాల్గొన్నారు.

అన్నీ సర్దుకుని వెళ్లేందుకు సిద్ధం కండి - టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అఖిలప్రియ

విశాలాంధ్ర -చాగలమర్రి: రాష్ట్రంలో వైసీపీ నాయకులు అన్నీ సర్దుకుని వెళ్లేందుకు సిద్ధం కండని టీడీపీ ఎమ్మెల్యే అభ్యరి భూమా అఖిలప్రియ విమర్శించారు. చాగలమర్రి పట్టణంలోని 2వ వార్డులో బాబుషూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. అనంతరం వార్డులో ఇంటింటికి తిరిగి , టీడీపీ-జనసేన ఉమ్మడిగా ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. రానున్న ఎన్నికల్లో టీడీపీకి ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. అనంతరం ఆమె మాట్లాడుతూ జగన్మోహన్రెడ్డి ఏముహూర్తాన సిద్ధం కండని పిలుపునిచ్చారో అది టీడీపీకి ప్రచారానికి బాగా పనికొస్తుందన్నారు. వైసీపీ నాయకులు అన్నీ సర్దుకుని వెళ్లిపోయేందుకు సిద్ధం కండన్నారు. తప్పుడు కేసులు తమ పై పెట్టివారు తిరిగి వారిపై కేసులు వేయించుకునేందుకు సిద్ధం కండన్నారు. అవినీతి అక్రమాలు చేసిన నాయకులకు ప్రజలు బుద్ధి చెబితే దానికి కూడా సిద్ధం కండని తెలియజేశారు. అధికారంలోకి వచ్చాక కార్యకర్తలను పటించుకోక పోవడం, కార్యకర్తల దగ్గరున్న ఆస్తులు, భూములు లాక్కోవడం లాంటి నీచమైన రాజకీయాలు చేస్తుంటే తట్టుకోలేక తమ వద్దకు వస్తున్నారన్నారు. గ్రామాల్లో కార్యకర్తలు, నాయకులను కాపాడుకోగలమని నమ్ముతున్న వారు తమపై నమ్మకం ఉంచి పార్టీలోకి వస్తున్నారన్నారు. టీడీపీ మైనార్టిసెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అన్సర్ బాష, మండల కన్వీనర్ నరసింహారెడ్డి, టీఎన్టీయూసీ ప్రధాన కార్యదర్శి గుత్తినరసింహులు, బీసీసెల్ స్పోక్ పర్సన్ సల్లా నాగరాజు, నాయకులు ఎంఎస్ షమి, కొలిమి ఉసేన్వలి, కొలిమి షరీఫ్, నూర్‌బాష, అజీం, కరిముల్లా, హనీఫ్, ఆవుల ప్రతాప్, రజాక్, కామిశెటి రమేష్, అబ్దుల్లా టైలర్ ఖాధర్ ,జెట్టి నాగరాజు,కెఆర్‌కె రవి,రజాక్, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీలోకి భారీగా వలసలు

వెలుగోడు :శ్రీశైలం నియోజకవర్గంలో అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి వరుస షాక్ లు తగులుతున్నాయి. వెలుగోడు పట్టణం లోని పాత తెలుగు పేట కాలానికి చెందిన 50 కుటుంబాలు తెలుగు పెద్ద శేషన్న, తెలుగు తిమ్మయ్య, మాజీ ఎంపిటిసి రమణ, మాజీ ఎంపిటిసి భద్రుడు, తెలుగు శ్రీనివాసులు, తెలుగు గోవిందు, వి.శ్రీను, గట్టప్పగారి వెంకటేశ్వర్లుల ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరికి మాజీ ఎమ్మెల్యే, శ్రీశైలం అసెంబ్లీ టిడిపి అభ్యర్థి బుడ్డా రాజశేఖర రెడ్డి కండువా వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. బీసీల అభ్యున్నతికి పాటు పడిన ఏకైక పార్టీ తెలుగుదేశం అని, టిడిపి తోనే బీసీల సంక్షేమం సాధ్యమని విశ్వసించి టిడిపిలో చేరినట్లు ఈ సందర్భంగా వారు తెలిపారు. రానున్న ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి బుడ్డా రాజశేఖరరెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు.అలాగే పొట్టి శ్రీరాములు సెంటర్ వద్ద గల వాసవి అన్నసత్రంలో ఆర్య వైశ్యులు కూడా తెలుగుదేశం పార్టీలో చేరారు.సుమారు 30 కుటుంబాలు రవి, జనార్దన్ ఆధ్వర్యంలో బుడ్డా సమక్షంలో పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఎల్లాల కృష్ణుడు, మాజీ సర్పంచ్ కలాం, శేషిరెడ్డి, డా. జాకీర్, సంజీవరాయ ప్రసాద్, రామానాయుడు, హిదాయత్ అలీ, ఖలీలుల్లా ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

శిల్పా కుటుంబ పాలన నుండి ప్రజలకు త్వరలో విముక్తి

వైసీపీకి షాక్ ఇచ్చిన ఆర్యవైశ్యులు

ఆర్యవైశ్యుల అభివృద్ధికి కట్టుబడి ఉంటా

నంద్యాల టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్

విశాలాంధ్ర - నంద్యాల: తెలుగుదేశం పార్టీ ఆర్యవైశ్యుల అభివృద్ధికి కట్టుబడి ఉందని నంద్యాల ఆపార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా నంద్యాల తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు వైసీపీకి చెందిన తిరువీధి ప్రసాద్, తిరువీధి మణికంఠ వారి కుటుంబ సభ్యులతో 4,11 వార్డులకు చెందిన 300 మంది వైసీపీ నాయకులతో కలుపుకొని టీడీపీలో చేరారు. వారికి ఎన్ఎండి ఫరూక్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శులు తులసిరెడ్డి, ఏవిఆర్ ప్రసాద్, నంద్యాల టీడీపీ జిల్లా కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్‌లు పార్టీ కండువా వేసి వారిని పార్టీలోకి ఆహ్వానించారు.ఈసందర్భంగా ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ నంద్యాలలో వైసీపీ ఖాళీ అవడం ఖాయమని, టీడీపీ నిండుకుండలా కళకళలాడు తుందన్నారు. శిల్పా కుటుంబాన్ని నమ్మి మోసపోయిన వారే శిల్పా కుటుంబాన్ని కొండ సుంకేసులకు పంపుతారని, నంద్యాలలో ఆర్యవైశ్య కుటుం బాలు కోట్లు విలువ చేసే స్థలాలున్నాయని, ఎన్నో స్థలాలను వారు స్వచ్ఛందంగా స్కూళ్లకు, కాలేజీలకు, హాస్పటల్లకు ఇచ్చారని కానీ శిల్ప కుటుం బం ఒక సెంటైనా ఇచ్చిందా అని ప్రశ్నించారు. శిల్ప సహకార్‌తో ఆర్యవైశ్యుల వ్యాపారాలకు దెబ్బతీస్తుందని, అలాగే మున్సిపల్ ఎన్నికలలో ఒక ఆర్యవైశ్యుడు నిలబడితే వారిని పలు రకాలుగా ఇబ్బందులకు గురి చేశారన్నారు. తిరువీధి కుటుంబసభ్యులు 20ఏళ్లుగా శిల్పా కుటుంబాన్ని నమ్ముకొని ఉంటే వారికి మొండి చేయి చూపించారన్నారు. కాబట్టి ప్రజలు, ఆర్యవైశ్యులు అందరూ గమనిస్తున్నారని రాబోయే ఎన్నికలలో టీడీపీకి ఓటు వేసి చంద్రబాబు నాయుడు సీఎం చేసుకొని, నంద్యాలలో తననుఎమ్మెల్యేగా గెలిపించుకుంటే నంద్యాలను అభివృద్ధి చేయడంలో ముందుంటా అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నాగార్జున, మాజీ కౌన్సిలర్లు చింతల సుబ్బరాయుడు, హనీఫ్ , నంద్యాల టీడీపీ పట్టణ అధ్యక్షులు ముని యార్ ఖలీల్, జనసేన నాయకులు విశ్వనాథ్, నంద్యాల మండల నాయకులు, వార్డు నాయకులు తదితరులు పాల్గొన్నారు.